పరిగి: సావిత్రీబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తాండూరు: సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నేతలు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మర్పల్లిలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

పరిగి, జనవరి 3: మహిళల చదువు కోసం సావిత్రీబాయి పూలే కృషి చేశారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పరిగిలోని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్యను పూలే దం పతులు ప్రోత్సహించారని కొనియాడారు. పరిగిలోని మున్సిపల్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ ఎదిరె కృష్ణ, వేముల కిరణ్, జేపీసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు: సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను శుక్రవారం తాండూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, నేతలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్, పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అన్నారు. భర్త జ్యోతీరావు పూలేతో కలిసి పూణేలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యా అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.

కొడంగల్: కొడంగల్, బొంరాస్‌పేట, దుద్యాల, దౌల్తాబాద్ మండలా ల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిం చారు. కొడంగల్ అంబేద్కర్ కూడలిలో సంఘీభావ కమిటీల ఆధ్వ ర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొడంగల్ మండలంలోని హుస్సేన్‌పూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయురాలు సంధ్యను ఘనంగా సన్మానిం చారు. దుద్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో విజయరామారావు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు మల్లప్ప , సుధాకర్‌రావు, శ్రీనివాస్ ముకుంద్‌రెడ్డి రమేశ్, వహీద్, హుస్సేన్‌పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్, సంఘీభావ కమిటీల నాయకులు కృష్ణంరాజు, రమేశ్‌బాబు, బుస్స చంద్రయ్య, కన్నోజి వెంకటేశ్వర్లు, ఎరన్‌పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంట్వారంలో..

వికారాబాద్: వికారాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ కోరారు. ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్, వివిధ మండల నాయకులు వెంకటేశ్, రాజు, నర్సింహులు, శివ, అశోక్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఏఐఎంఎస్, పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ నాయకులు రాములు, గోపాల్, అశోక్, శ్రీకాంత్, వెంకటయ్య, ప్రభావతి, గీత తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను సన్మానిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధి కా రులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంట్వారం/(కోట్‌పల్లి): బంట్వారం, కోట్‌పల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. బస్వాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ శివరాజ్, మాజీ సర్పంచ్ నర్సింహులు, శాకం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ : సామాజిక విప్లవ కారిణి సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందూర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు అంజయ్య, డి. శ్రీనివాస్, హెచ్ ఆనంద్ కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు వివిధ పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు.


తాండూరు రూరల్: మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లను సన్మానించారు.

పూడూరు: మండల పరిధిలోని కడ్మూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తాండూరు రూరల్: సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. తాండూరు మండలం, జినుగుర్తి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగప్ప, మృత్యుంజయస్వామి, ఉపా ధ్యాయులు జయశ్రీ, భాగ్యశ్రీ, స్వప్నకుమారిలతోపాటు ఏఎం సీ డైరెక్టర్ ఆజ్మత్ అలీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు నర్సింహు లు, తులమ్మ తదితరులు ఉన్నారు.

కులకచర్ల: చౌడాపూర్ మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మిప్రసన్నకుమారి, మండల వ్యవసాయాధికారి పరిమళ, ఆర్ఐ వెంకటాచారి, లక్ష్మమ్మ, జగన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అశోక్, ఏఈవో విశ్వనాథ్, యాదయ్య, ప్రభు, వెంకట్, విజయ్, నషీర్, నర్సింహులు అంగన్‌వాడీ టీచర్లు కల్పన, అపర్ణ, అరుణ పాల్గొన్నారు.

పూడురులో..


కొడంగల్ అంబేద్కర్ కూడలిలో సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో..

ధారూరులో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చౌడాపూర్ మండల కేంద్రంలో..

పెద్దేముల్‌లో..

తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- నాలుగు ఇండ్ల తాళాలు పగుల గొట్టిన దొంగలు
- ఒక ఇంట్లో తులంన్నర బంగారం చోరీ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

కొనాపూర్‌లో దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ఎస్సై విఠల్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 3 : తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసి, దొంగతనానికి పాల్పడిన సంఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాండూరు మండలం, కొనాపూర్ గ్రామానికి చెందిన బంటు నర్సింహులు, తిప్పయ్య, వెంకటయ్య, రాములు ఇండ్లకు తాళాలు వేసి ఉన్నాయి. బంటు నర్సింహులు ఇంటికి తాళం వేసి, మరో ఇంట్లో పడుకున్నాడు. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు తాళం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించారు. అనంతరం ఇంట్లో ఉన్న తులంన్నర బంగారాన్ని దొంగిలించారు. మరో మూడు ఇండ్ల తాళాలు పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించారు. ఆయా ఇండ్లలో ఏమీ లభించలేదు. ఇంటి పక్కనే నూతనంగా సీసీ రోడ్డు వేశారు. దొంగతనం జరిగిన ఇంటి పక్కనే వేసిన సీసీ రోడ్డుపై నుంచి దొంగలు నడుచుకుంటూ వెళ్లిన పాదముద్రలను పోలీసులు గమనించారు. క్లూస్ టీం ద్వారా దొంగల ఆచూకీ కనుగొని, త్వరలో దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. బంటు నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ నగేష్, ఎస్సై విఠల్‌రెడ్డి లు పరిశీలించారు. దొంగతనం ఎలా జరిగిందని చుట్టు పక్క ల నివాసం ఉండే ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఆదిబట్లకు రూ.20 కోట్ల పెండింగ్ నిధులు విడుదల

ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయం

ఆదిబట్ల, జనవరి 3 : రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏ ఆధీనంలో పెండింగ్‌లో ఉన్న నిధులను శుక్రవారం విడుదల చేసింది. ఇప్పటికే మున్సిపాలిటీలలో ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా వసూలు చేసిన భవన నిర్మాణ అనుమతుల రుసుములు, లేఅవుట్ ఫీజులు, టీఎస్ బీపాస్‌లకు ఎంతో మంది ఆన్‌లైన్ ద్వారా స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించి అనుమతులు పొందారు.అందులో ఆదిబట్ల మున్సిపాలిటీకి రావాల్సిన వాటాను 2019 నుంచి 2024 వరకు ఐదేండ్ల నుంచి చెల్లించ కుండా పెండింగ్‌లో ఉంచారు. శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీకి రావాల్సిన వాటా నిధులు రూ.20 కోట్ల ను ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే పాలక వర్గం గతేడాది అక్టోబర్ 15నమా మున్సిపాలిటీకి రావాల్సిన వాటా నిధులు వెంటనే విడుదల చేయాలని హెచ్ ఎండీఏకు విన్నపించుకున్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలతో పాటు ఆదిబట్ల మున్సిపాలిటీకి నిధులు విడుదల చేసింది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కాస్త ఊరట కలిగింది. ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు పనులు, అండర్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ పనులకు పాలక వర్గం శ్రీకారం చుట్టనున్నారు.

ప్రభుత్వం పెం డింగ్ నిధులు రూ.20కోట్లు విడుదల చేయ డంతో అభివృద్ధి పనులకు ఎంతో దోహద పడుతాయని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. వచ్చిన నిధులతో పాలక వర్గ తీర్మానం మేరకు అభివృద్ధి పనులు చేపడుతామని కమిషనర్ బాలకృష్ణ తెలిపారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి


కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పరిగి, జనవరి 3 : పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మండలం నస్కల్‌లో రూ.99లక్షలతో నస్కల్-బర్కత్‌పల్లి రహదారిలో కల్వర్టు, రూ.81లక్షలతో కేజీబీవీలో అదనపు తరగతి గదులు, రూ.20లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం, నర్సయ్యగూడలో రూ.20లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, కల్వర్టులు, విద్యాభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకువస్తానని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర హామీలు త్వరలో నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళ మృతి.. ఆసుపత్రి ఎదుట ఆందోళన

పరిగి, జనవరి 3 : దోమ మండలం గూడూరు గ్రామానికి చెందిన యాదమ్మ గర్భసంచి ఆపరేషన్ కోసం పరిగి పట్టణంలోని సాధన మల్టీ స్పెషల్ హాస్పిటల్‌లో చేరింది. గురువారం గర్భసంచి ఆపరేషన్ నిర్వహించిన మరుసటి రోజు శుక్రవారం ఆమెను నడిపిస్తున్న సమయంలో మహిళ జారి కింద పడిపోయింది. దీంతో మహిళను వికారాబాద్‌లోని ఇషా ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతిచెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆమె కుటుంబసభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నాసిరకం సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

ధారూరు, జనవరి 3: మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రా మంలో ఎంపీ నిధులతో దళిత వాడలో నాసిరకంగా సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీపీఎం మండల కార్యదర్శి సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ అదనపు జిల్లా కలెక్టర్ సుధీర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్ర మం లో నాయకులు జోగు లాలయ్య ఉన్నారు.

పంట వివరాలను నమోదు చేసుకోవాలి

తెగుళ్ల నివారణపై రైతుకు అవగాహన కల్పిస్తున్న డీఏవో మోహన్ రెడ్డి

యాలాల, జనవరి 3: రైతులు యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని డీఏవో మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు లాభదాయకమైన అరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట సాగు వివరాలను నమోదు చేసుకుంటే దిగుబడులను సులువుగా విక్రయించుకొనే అవకాశం ఉంటుందన్నారు. సాగు సమస్యలపై రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF TELANGANA STATE AT HYDERABAD
O.P.NO. 31 OF 2024

BETWEEN:
Viswa Bharathi Mutually Aided Co-operative Credit Society Ltd., Regd. No. AMC/HYD(U)MACS 2002(69)/Credit, R/o. #2-2-1132/10A, Opp: SBI, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Rep. by its Authorized Signatory, Sri S.N.Venugopalaswamy. ...Petitioner

AND

1. Saddi Sandeep Reddy, S/o. Saddi Sudharshan Reddy, Aged about 32 years, R/o. 1-6, Nuthankal Village, Ranga Reddy (District), Telangana State-501 401.
2. Saddi Santosh Reddy, S/o. Saddi Sudharshan Reddy, Aged about 36 years, R/o. 1-6, Nuthankal Village, Ranga Reddy (District), Telangana State-501 401 (Represented by its General Power of Attorney Holder).
3. Dundigalla Jaipal, S/o. Dundigalla Bagaiah, Aged about 41 years, R/o. 4-88, Athvelly Village, Medchal, Medchal-Malkajgiri District-501 401.

...Respondents.

The above named petitioner filed a petition in OP.No. 31/24 U/S 37(1) of T.S. Mutually Aided Co-operative Societies Act, 1995. Claiming for Rs. 72,54,433/- (Rupees Seventy Two Lakhs Fifty Four Thousand Four Hundred and Thirty Three only) as on 31-07-2024 against all the respondents and filed a petition IA No. 283 of 2024 for taking steps for paper publication in local News Paper. The Honourable Co-op. Tribunal allowed the IANo. 283 of 2024 on 20-12-2024 and thus posted the matter on 20-01-2025 at 10.30 AM for the appearance of Respondent No. 1, 2 & 3 of the above. If you fail to appear in person or through an Advocate, you will be set exparte and the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- RAHUL KANDHARKAR, Advocate
Office at 3-1-80/A, Esamiya Bazar, Kachiguda, Hyderabad-500 027, **Mobile: 9908624087,**
Email: rahul@rahullawoffices.com.

టీజీయూఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

పరిగి, జనవరి 3 : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం(టీజీయూఎస్) పరిగి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. టీజీయూఎస్ మండల శాఖ అధ్యక్షుడిగా విస్లావత్ రఘు, ప్రధాన కార్యదర్శిగా జరుప్ల హరిచందర్, గౌరవాధ్యక్షుడిగా నేనావత్ నీల్‌సింగ్, కోశాధికారిగా దేవుసోత్ హన్మంతు, అసోసియేట్ అధ్యక్షులుగా మూడావత్ వెంకట్, ఉపాధ్యక్షులుగా పాత్లావత్ రమేశ్, మీడియా కన్వీనర్‌గా కాట్రవత్ రాజు, మహిళా ఉపా ధ్యక్షురాలుగా మూడావత్ సంగీత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్, ప్రధాన కార్యదర్శి కంల్యానాయక్, పరిగి, దోమ, బొంరాస్‌పేట్‌ల ఎంఈవోలు గోపాల్, వెంకట్, హరిలాల్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శంకర్ పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిని మండలంగా చేయాలి

గట్టుఇప్పలపల్లిలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న గిరిజన మహిళలు, నాయకులు

కడ్తాల్, జనవరి 3 : గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 64వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం చేపట్టిన దీక్షలో రుక్కి, సుజాత, వసంత, లక్ష్మి, బుజ్జి, పద్మమ్మ, నీరా, బాలకిష్టమ్మ కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నాయకులు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, కార్యదర్శులు ఆంజనేయులు, అనిల్, ఇస్సాక్, శ్రీధర్, మాణిక్యరెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య, బాలయ్య, రాములు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

కులకచర్ల, జనవరి 3: చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన బండారు శ్రీశైలమ్మకు 29,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దామోధర్‌రెడ్డి, సత్యకుమార్, కిషన్‌నాయక్, రాజు, రాములు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 మందికి జరిమానా

యాలాల,జనవరి3: మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందికి రూ. 1000 చొప్పున జరిమానాలను, జైలు శిక్షను విధిస్తూ శుక్రవారం అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమాహారతి తీర్పు వెలువరించారు. అందులో బాలకృష్ణయ్య, వబ్బే మహేశ్‌లకు 2 రోజుల జైలు, రత్నం, పాండూ గౌడ్, రియాజ్, స్జీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణలకు ఒక్కరోజు జైలు శిక్ష విధించారు. తోపుడు బండీతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న మక్సూద్‌కు రూ.500 జరిమానా విధించారు.